# నేనూ ఒక మనిషినా?



(మధుశ్రీ)



ఎండలు మండిపోతున్నాయి. సూర్యుడి వడగాడ్పుల తీవ్రతకి [illegible] జన సంచారం పల్చబడింది అక్కడా అక్కడా విసిరేసినట్లు ఒకటి రెండు రిక్షాలు ఒకళ్లో మనిషీ తప్ప ఆ రోడ్డు మీద ఇంకెవరూ కనబడ్డం లేదు

తాలూకా ఆఫీస్ గుమాస్తాలంతా ఎవరి పనుల్లో వాళ్ళు నిమగ్నమై ఉన్నారు. వరండాలో (ట్రెజరీ కిటికీ దగ్గర, దంతలో [illegible], ఒంటరిగా నిలబడి, మౌనంగా సిగరెట్ దమ్ములాక్కుంటున్నాడు ఒక పోలీస్

తాసిల్దార్ సుందరరామయ్య ఫాన్ క్రింద కూర్చుని కాగితాలు తిరగేస్తూ మధ్య మధ్య సంతకాలు పెడుతున్నాడు సుందరరామయ్యంటే ఆఫీస్ అంతా హడల్. సరిగ్గా పదిన్నరకే ఆఫీస్‌కి 'కరెక్ట్‌గా' వచ్చేస్తాడు తన క్రింది గుమాస్తాల్ని కూడా అలాగే రమ్మంటాడు మళ్ళీ సరిగ్గా సాయంత్రం అయిదయిందంటే ఎవ్వర్నీ ఆఫీసులో ఉండనివ్వడు తనుండడు అంత పంక్చువాలిటీ కోసం పాటుబడేవాళ్లు ఎక్కడో కాని ఉండరన్నది అసత్యం కాదు

కిటికీలోంచి వేడిగాలి కొడుతోంది.

పనిచేసుకుంటూన్న సుందరరామయ్య తలెత్తి కిటికీలోంచి బయటికి చూశాడు. కాస్మొపొలిటన్ క్లబ్ వరకూ రోడ్డుమీద జనసంచారం లేదు. ఎదురుగుండా దాబా అరుగుమీద ఒక చిన్న కుర్రాడు ఐస్ ఫ్రూట్ తింటున్నాడు. గజ్జల మువ్వలు వాయించుకుంటూ రిక్షావాడు ఏదో సినిమా పాట గొణుక్కుంటూ వెళ్ళిపోతున్నాడు.

ఆ ఎండలో కాళ్ళు కాలుతున్నాయి కాబోలు ఒక కుర్రాడు గబగబా వస్తున్నాడు. అడుగులు తేల్చి తేల్చి వేస్తున్నాడు. రోడ్డుమీద తారు కరిగి నల్లగా నిగనిగలాడుతూ సముద్రంలా కనిపిస్తోంది.

ఆ కుర్రాడు ఇటే వస్తున్నాడు.

తాలూకా ఆఫీస్ కేసే దృష్టినిలిపాడు.

కాంపౌండ్‌లో అడుగు పెట్టాడు...

వరండా ఎక్కాడు

చేతిలో ఏవో ఫైళ్ళున్నాయి. ఎస్. ఎస్. ఎల్. సి. బుక్కు, ఇంకా ఏవో కాగితాలు ఉన్నాయి

సుందరరామయ్య అతని కేసే చూస్తున్నాడు. ఆ కుర్రాడు (అంటే ఇరవై ఏళ్ళకు తక్కువే ఉంటాయి!) ద్వారంలో నిలబడ్డాడు

“నమస్కారం సార్...” అన్నాడు సిగ్గుపడుతూ.

“ఎందుకు?” అన్నట్లు చూశాడు సుందర రామయ్య.

దగ్గరగా నడిచాడు.

ఆ కుర్రాడెప్పుడూ తనంత తానుగ వెళ్ళి ఏ పనీ చేసుకోనట్టే కనబడుతున్నాడు, బెదురు చూపులూ అతనూ టేబిల్ దగ్గరకి వచ్చాడు.

# ★ నేనూ ఒక మనిషినా? ★

విప్పి సర్టిఫికేట్లు పైకితీశాడు.

తీస్తూ—

"నేనండీ... ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకుంటున్నానండీ...ట్రూ కాపీలు సర్టిఫై చెయ్యాలి!...మా నాన్నగారు మీ దగ్గరకి వెళ్ళమన్నారు..."

కంఠతాపట్టిన పాఠంలా గడగడా వప్పగించేశాడు.

"ఎవరు మీ నాన్నగారు?" అడిగాడు సుందరరామయ్య. జేబు రుమాలుతో ముఖం తుడుచుకుని—

"కె. రాఘవరావు గారండి..." ఏదో కొంతధైర్యం ఈ సారి అతనిలో పుంజుకుంది.

"ఎవరూ...తాసిల్దారీ చేసి రిటైర్ అయ్యాడాయనేనా?..." అన్నాడు సుందరరామయ్య.

"ఔనండి..."

"నాకు వీల్లేదు... ఇప్పుడు, సర్టిఫై చెయ్యడానికి!"

"ఎల్లుండి లాస్ట్ డేట్ అండీ... అందుకని..." ఇంకా ఏదో అనబోయాడు.

"నాకు పనుంది...నువ్వు వెళ్లు.." ఛీదరించుకుని అతన్ని చూడనట్లే నిర్లక్ష్యంగా తనపనిలో నిమగ్నుడయ్యాడు.

అతడు ఏడుపుముఖం పెట్టుకుని బరువుగా కాళ్లీడ్చుకుంటూ అక్కడనుండి కదిలాడు.

వెళ్లిపోతున్న తన్ను చూస్తుంటే సుందరరామయ్యకి ఎప్పటివో విషయాలు అతని మనఃపథంలో మెదిలాయి.

* * *

అప్పుడు సుందరరామయ్యకి ఇరవైరెండేళ్లు. ఆ యేడే బి.ఏ. ప్యాసై ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. ఎన్నెన్ని చోట్లకో తిరిగాడు. ప్రతీ ఉద్యోగం అతనికి అందుబాటులో ఉన్నట్టే కనబడి తీరా దగ్గరికి వెళ్లేసరికి ఎండమావుల్లా కనబడేవి.

అదే టైమ్‌లో సర్వీస్ కమీషన్‌కి కట్టాడు. అప్లికేషన్ ఫారమ్ తెప్పించాడు. పూర్తిచేశాడు. ట్రూ కాపీలు సర్టిఫై చేయించవలసిన అవసరం ఏర్పడింది. అతనికి చిన్నప్పుడే తండ్రిపోయాడు. అతని విషయంలో శ్రద్ధ తీసుకొనేందుకు గానీ ఆ చేవాళ్లెవరూ లేరు ఒక్క తల్లి తప్పించి. ఆమె ఆడదికదా! అందుకని సమస్తం తనే చేసుకోవలసి వచ్చేది!

సర్టిఫికేట్లు; టెస్టిమోనియల్స్...ట్రూ కాపీలుపట్టుకుని బయులుదేరాడు. తిన్నగా తాలూకా ఆఫీసుదగ్గరకి వెళ్లాడు. అక్కడ తనెవర్నీ ఎరగడు. అయినా ట్రూ కాపీ సర్టిఫై చేయించడానికి ఎరుగుండవలసిన అవసరం ఏమిటి? ఒరిజినల్స్ చూసి సంతకాలు పెట్టటమే కదా అనుకున్నాడు.

తాసిల్దారికి తక్కువ హోదాలో ఉన్నవాళ్ల సంతకాలు పనికిరావు. ప్రతీ అప్లికేషన్‌కి తాసిల్దార్ సంతకాలెలావస్తాయి? అందరికీ ఎరుగున్నవాళ్ళెలా ఉంటారు? అదే అతనికి ఆలోచనల్లో వచ్చేదికాదు. ఏ పెద్దమనిషైనా చేస్తే సరిపోదా అనీ అనుకునేవాడు.

ఆ ఎండలో...ఎండిపోతూన్న గొంతుతో ...చెమట తుడుచుకుంటూ ఇదే ఆఫీస్ ఆవరణలో అడుగుపెట్టాడు. భయపడుతూ, భయపడుతూ గరండా ఎక్కాడు. ఇప్పటి ఈ కుర్రాడి పరిస్థితీ ఆనాటి తన పరిస్థితీ ఒక్కలాగే ఉన్నాయి. ఇతనికి తల్లీతండ్రీ ఉన్నారు. తనకి తల్లిమాత్రమే ఉంది...

ఇలా అనుకుంటూనే కిటికీలోంచి చూశాడు.

ఆ వ్యక్తి నడుస్తున్నాడు ఎండలో.

అతడు మనసులో ఏమనుకుంటున్నాడో! తనని తిట్టుకుంటాడు బహుశః

## అసలు ప్రశ్న

ఓ మనస్తత్వ శాస్త్రవేత్త ఓ కాలేజీలో హిస్టీరియా గురించి ఉపన్యాసం చెప్పి ముగించి, "ఏమైనా ప్రశ్నలడుగుతారా?" అని ప్రశ్నించాడు చుట్టూ చూస్తూ—

ఓ అబ్బాయి లేచి "హిస్టీరియా వచ్చి పడిపోయిన అమ్మాయిలను సముదాయించాలంటే వారిని ముద్దు పెట్టుకోవటం మంచిదని చెప్పారుగాదండీ!"అనడిగాడు.

"అవును. అయితే?"

"మరే...మరే ... అమ్మాయిలకు హిస్టీరియా తెప్పించటం ఏలాగో చెప్పండి?..." అన్నాడు బుఱ్ఱ గోక్కుంటూ ఆ అబ్బాయి.

కె. లీలావతి.

ఆనాడు తను తిట్టుకోలేదూ?...

పళ్ళు పటపట కొరుక్కోలేదూ?

నానాశాపనార్థాలూ పెట్టలేదూ?

అడుగో వెనక్కి చూస్తూనే వెడుతున్నాడు.

తప్పకుండా తిట్టుకుంటూనే ఉంటాడు! తనకి వినబడనప్పుడు తిట్టుకుంటేనేం?

మనసులో పరిపరివిధాల అర్థంపర్థంలేని చిత్రమైన భావాలు పరుగులు పెడుతున్నాయి!

"అయ్యోపాపం...అతన్ని పిలిపిస్తే?..."

వెంటనే మళ్ళీ 'కాదు కాదు' అనుకున్నాడు.

ఆనర్స్ ఫైనల్ ఇయర్ పరీక్షకి కూర్చునే స్టూడెంటులాగ, శోభనపు గదిలోకి ప్రవేశిస్తున్న కొత్త పెళ్లికొడుకులా తను ఆనాడు తాసిల్దార్ ఆఫీస్‌రూంలోకి ప్రవేశించాడు.

ఆనాటికి తనకింకా జీవితపు లోతుపాతులు...బ్రతుకు బరువులూ అంటే ఏమిటో తెలియవు. ప్రపంచపు రీతులు పోకడలూ తెలియవు.

కాలేజీలోంచి కొత్తగా బయటికి, పంకప్రపూరితప్రపంచంలోకి అడుగిడిన రోజులు...కాలేజి ఆవరణలోంచే బయటి ప్రపంచాన్ని చూసేవాడు. కాలేజీలోని ఫుట్‌బాల్ ప్లేగ్రౌండ్‌లాగే పచ్చగా అందంగా ప్రపంచం ఉంటుందనుకునే రోజులు...

బయటికి వచ్చాక ఆ రంగుటద్దాల రంగు పోయింది. రోడ్లుఅన్నీ దుమ్ముతో...బుస్సుమనే బూడిదతో...ఎక్కడా సౌందర్యం అనేది లేకుండా ఉన్నాయి.

ప్రకృతిసౌందర్యానికీ ప్రపంచం నోచుకోలేదనిపించింది.

తాసిల్దార్ రాఘవరావుగారు తనని చూసి బుర్రపైకెత్తాడు. ఏందుకని కటువుగా అఫీషియల్ గొంతుతో ప్రశ్నించాడు.

అసలే గజగజలాడుతూ అక్కడ నిలబడ్డ సుందరరామయ్యకి నిలువునా ప్రాణాలెగిరిపోయినట్టే అనిపించింది.

గొంతు తడిఆరిపోయింది.

నాలికతో పెదాలు తడుపుకున్నాడు.

"మరండి...మరి..." జవాబే చెప్పలేకపోయాడు ఒకటోక్లాసు చదువుతున్న కుర్రాడిలా.

"చెప్పవయ్యా పనుంది..."

కొరడాతో 'ఛళ్' మనిపించినట్లు రాఘవరావు కంఠం అధికారికదర్పంతో ప్రతిధ్వనించింది ఆఫీసంతా!

చెప్పదల్చుకున్న విషయం గొంతులో సుళ్లుతిరిగి పోయింది.

చెప్పక తప్పదు.

గుండెలు బిగబెట్టుకున్నాడు.

"ట్రూ కాపీస్ సర్టిఫై....."

పూర్తి చెయ్యకుండానే—

మాకీ దోప నేమిటయ్యా... ఐ కాంట్ డూ ఇట్ నౌ...గో అండ్ మీట్ సంబడీ..."

ఝుణ్ ఝుణ్ లాడించి నిర్లక్ష్యంగా తన పనిలో నిమగ్నుడైయాడు రాఘవరావు.

ఛీ—అనిపించింది తనకి...

తన చదువుకైనా గౌరవం లేకపోయిందే అనుకున్నాడు.

సిగ్గుపడిపోయాడు—

అవమానభారంతో క్రుంగిపోయాడు.

జీవితంలో మొదటి అనుభవం!

జీవితం అంతా ఇంక తనకి అవమానమే!

ఇదొక అపశకునంగా భావించుకున్నాడు!

సర్టిఫై చెయ్యకపోతే చెయ్యకపోయాడు కసరి కొట్టడమెందుకు. మర్యాదగా తనకి వీల్లేదని చెప్పకూడదూ? కించపరచడం ఎందుకు?...తనేం ఆయన ప్యూనా?

ఇవతలకి వచ్చేస్తూ, ఏడుస్తూ, మనసులో కుళ్లాడు!

తను అశక్తుడు!

అంతకన్నా తను చేయగలిగిందేముంది?

తనే ఆయనపై అధికారి అయితే ఏంచేసేవాడినో కదా! అనుకున్నాడు.

తిరుగుముఖం పట్టాడు.

ప్రపంచం అంతా తన్ను చూసి నవ్వుతూన్నట్లే, అవమానిస్తున్నట్లే అనిపించింది.

కిళ్లీ కొట్టుదగ్గర సోడా పుచ్చుకుని మళ్ళీ ఆ మహా సముద్రంలాంటి రహదారిలో నలుగురిలోను ఒకడయ్యాడు! తనెన్నో ఊహించుకుని ఆశలరాగాలు ఆలాపించుకునేవాడు! కాని అవి అన్నీ గాలిమేడలే అనుకోగలిగాడు!

తనే తాసిల్దార్ అయితే...

తన దగ్గరికే ఇలా సర్టిఫై చెయ్యమని ఎండలో చెమట తుడుచుకుంటూ కుర్రాళ్లు వస్తే...ఎప్పుడూ చెయ్యకుండా పంపకూడదు.

"పైగా వాళ్లని ఉత్సాహపరచాలి...

ఏం చదువుకున్నావు నాయనా?

ఏ ఉద్యోగానికి "అప్లై" చేస్తున్నావ్?

ఈ ఉద్యోగం నీకు తప్పకుండా వస్తుంది.

భయపడకు—

ఇత్యాదిగా...

పైగా కూర్చోపెట్టి గౌరవించాలి.

అవసరమైతే కాఫీకూడా తెప్పించి ఇవ్వాలి!

ఇలా చిత్రంగా రకరకాలుగా అనుకున్నాడు.

అవన్నీ జ్ఞాపకం వచ్చి తనలో తనే నవ్వుకున్నాడు.

మళ్ళీ రోడ్ కేసి దృష్టిసారించాడు!

అదుగో అతను మళుపు తిరుగుతున్నాడు.

తననుకున్న దీనాడు ఆచరణలో పెట్టలేకపోతున్నాడు. అతని తండ్రి తనకి సర్టిఫికేట్లమీద సంతకాలు చెయ్యలేదనేకదా తను నిరాకరించాడు.

తను కాకపోతే మరొకడు చేస్తాడు.

రాఘవరావుగారికి బుద్ధిచెప్పాలి. ఆయన చేసిన పాపానికి ఆ పుత్రుణ్ణి ఎందుకు బాధపెట్టాలి!

తను చేస్తున్నది చాలా తప్పు!...

తను మనిషేనా?

"అపకారికినుపకారము నెపమెన్నక..."

అప్రయత్నంగా అతని కంఠంలో గిరగిర తిరిగింది చిన్నప్పటి పద్యం.

ఆయనకి శిక్షేమిటి?

తన మానవత్వం నిలబెట్టుకోవాలి.

ఆయనకి బుద్ధి చెప్పాలి!

ఒక్కటే మార్గం. అతన్ని పిల్చి తను సంతకాలు చెయ్యాలి.

"ప్యూన్—"గట్టిగా కేక పెట్టాడు.

చేతులు కట్టుకు నిలబడ్డాడు ప్యూన్.

"ఇదిగో ఆ వెళుతున్న అబ్బాయిని ఇలా పిల్చుకురా!"

ప్యూన్ పరుగుపెట్టి ఆ అబ్బాయిని పిల్చుకువచ్చాడు.

అన్నింట్లమీద సంతకాలు పెట్టాడు.

"అబ్బాయ్. నువ్వూ ఆఫీసర్ అవుతావు. అప్పుడు నీదగ్గరికి అనేకమంది పనికోసం వస్తూంటారు. ఎవ్వర్నీ కించపరచకు. మీ నాన్నగారూ నన్నుగుగుగురే!... అయినా కనుక్కో 'ఎరుగుదురా?' అని... విష్ యు గుడ్ లక్...వెళ్లు..." అన్నాడు సుందరరామయ్య.


అతను తృప్తిగా, విజయగర్వంతో అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు తనకా ఉద్యోగం వచ్చేసినంత సంతోషంతో.

"హమ్మయ్య ... నిట్టూర్చాడు తేలిగ్గా సుందరరామయ్య.

"నేనూ ఒక మంచిపని చేశాను..."

"నేనూ ఒక మనిషి నే...!"

అనుకున్నాడు తాసిల్దార్ సుందరరామయ్య. ★

తయారు చేయువారు
జెరాడ్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్,
88, మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

1959 మా స్వర్ణోత్సవ సంవత్సరము



పేరొందిన సినీతారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన అశోకా రాయల్ టాల్క్ పౌడరు, డీలక్సును ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

విజయా కెమికల్స్..........మద్రాసు-7.